

## కమ్యూనిస్టుల ఉద్యమ రథసారథి రాజేశ్వరరావు

- సీపీఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి
- పార్టీ కార్యాలయంలో వర్ధంతి వేడుకలు

- వివరాలు 4లో..




## ఎన్ఎస్‌యూఐ వ్యవస్థాపక దినోత్సవం

- జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్
- హాజరైన ముఖ్యనేతలు

- వివరాలు 3లో..

TELANGANA CAPITAL సంపుటి 01 | సంచిక 02

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

కాంప్లిమెంటరీ కాపీ | కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల | బుధవారం 10 ఏప్రిల్ 2024 | పేజీలు 4




2

# ఢిల్లీ TO కోరుట్ల?

### కోరుట్ల, మెట్‌పల్లికి చేరుకున్న ఈడీ!

### బినామీల్లో మొదలైన గుబులు

(తెలంగాణ క్యాపిటల్ ప్రతినిధి, కరీంనగర్)

దేశవ్యాప్తంగా సంచలనం రేపిన లిక్కర్ స్కాం కేసు.. ఇప్పుడు ఉమ్మడి జిల్లాకు తాకినట్లుగా తెలుస్తోంది. రాష్ట్రాల ఎల్లలు దాటి నేరుగా ఢిల్లీ అధికార పార్టీ నాయకులతోనే కవిత సత్సంబంధాలు పెట్టుకొని లిక్కర్ వ్యాపారం చేయడం చర్చనీయాంశమైంది. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఆమె అడ్డదారులు తొక్కినట్లుగా పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. తాను ఆర్థికంగా ఎదగడానికి ఢిల్లీ నాయకులతో కలిసి వ్యాపార సంబంధాలు పెట్టుకున్నట్టుగా రాజకీయ వర్గాలు ఎప్పటి నుంచో విమర్శలు వినిపిస్తున్నాయి. లిక్కర్ వ్యాపారంలో ఎవరి పాత్ర ఎంత ఏ మేరకు ఉన్నా.. కవితను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు కొద్ది రోజుల క్రితం అరెస్టు చేశారు. ఈడీ అధికారులు ఇప్పుడు కవిత బినామీలపై ఫోకస్ పెట్టినట్లుగా సమాచారం. కవిత ఆస్తులు కోరుట్లలో ఉన్నట్లు అనుమానించిన అధికారులు.. రెండు రోజుల క్రితం కోరుట్లకు వచ్చి అనుమానితుల ఇళ్లలో సోదాలు నిర్వహించినట్లుగా తెలిసింది.



## ఉమ్మడి జిల్లాకు చేరిన లిక్కర్ కేసు

### కవిత బినామి ఆస్తులు కోరుట్లలోనే..?





ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉగాది వేడుకలు సంబురంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే ఆలయాలు భక్తులతో నిండిపోయాయి. అర్చకులు పంచాంగాన్ని చదివి వినిపించారు. మంత్రులు, రాజకీయ ప్రముఖులు, అధికారులు పంచాంగ శ్రవణంలో పాల్గొన్నారు. ప్రజలు సుఖసంతోషాల తో వర్ధిల్లాలని కోరుకున్నారు.

- లోపలి పేజీల్లో..

## నేతన్నల పోరాట ఫలితమే..



ఎన్నికల కోడ్ ముగిసేలోపు నేతన్నల డిమాండ్లన్నీ పరిష్కరించాల్సిందే..

- లేనిపక్షంలో సర్కార్ మెడలు వంచైనా హామీలను అమలు చేయిస్తాం
- అవసరమైతే దీక్షకు వెనుకాడబోం
- వర్కర్ టు ఓనర్ కొనసాగించాలి
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్

3

GENERAL NEWS

# ఢిల్లీ To కోరుట్ల..?




**ఉమ్మడి జిల్లాకు చేరిన లిక్కర్ కేసు**

**కవిత బినామీ ఆస్తులు కోరుట్లలోనే..?**

**కోరుట్ల, మెట్‌పల్లికి చేరుకున్న ఈడీ!**

**బినామీల్లో మొదలైన గుబులు**

**(తెలంగాణ క్యాపిటల్ ప్రతినిధి, కరీంనగర్)**

దేశవ్యాప్తంగా సంచలనం రేపిన లిక్కర్ స్కాం కేసు.. ఇప్పుడు ఉమ్మడి జిల్లాకు తాకినట్లుగా తెలుస్తోంది. రాష్ట్రాల ఎల్లలు దాటి నేరుగా ఢిల్లీ అధికార పార్టీ నాయకులతోనే కవిత సత్సంబంధాలు పెట్టుకొని లిక్కర్ వ్యాపారం చేయడం చర్చనీయాంశమైంది. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఆమె అడ్డదారులు తొక్కినట్లుగా పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. తాను ఆర్థికంగా ఎదగడానికి ఢిల్లీ నాయకులతో కలిసి వ్యాపార సంబంధాలు పెట్టుకున్నట్టుగా రాజకీయ వర్గాలు ఎప్పటి నుంచో విమర్శలు వినిపిస్తున్నాయి. లిక్కర్ వ్యాపారంలో ఎవరి పాత్ర ఎంత ఏ మేరకు ఉన్నా.. కవితను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు కొద్ది రోజుల క్రితం అరెస్టు చేశారు. ఈడీ అధికారులు ఇప్పుడు కవిత బినామీలపై ఫోకస్ పెట్టినట్లుగా సమాచారం. కవిత ఆస్తులు కోరుట్లలో ఉన్నట్లు అనుమానించిన అధికారులు.. రెండు రోజుల క్రితం కోరుట్లకు వచ్చి అనుమానితుల ఇళ్లలో సోదాలు నిర్వహించినట్లుగా తెలిసింది.

## నిజామాబాద్ ఎంపీగా..

ముఖ్యమంత్రి కూతురు అయినప్పటికీ.. అటు తండ్రి చరిష్మాను వాడుకుంటూ.. తన సొంత ఈమేజీతో నిజామాబాద్ జిల్లాలో కవిత తిరుగులేని నాయకురాలిగా ఎదిగారు. అందులోభాగంగా ఓసారి ఎంపీగానూ గెలుపొందారు. అయితే.. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో రెండుసార్లు అధికారం చేపట్టడంతో పార్లమెంట్ పరిధిలో అధికారవర్గం అంతా కూడా ఆమె కనుసన్నల్లోనే పయనించింది. చెప్పిన పనిచేయని అధికారులపై శాఖాపరమైన చర్యలు సైతం తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే.. కవిత ఆర్థికంగా ఎదగడానికి ఒక దారి ఎంచుకుంటే, ఆమె అనుచరులు మాత్రం ఆమె అధికారాన్ని అడ్డుపెట్టుకొని విచ్చలవిడిగా ప్రవర్తించారనే విమర్శలు ప్రజల్లో సైతం ఉన్నాయి. కవిత అనుచరులుగా ఎదిగిన పలువురు నాయకులు భూ కబ్జాలు, అక్రమ వసూళ్లు, అధికారులకు వేధింపులు, అక్రమ బదిలీల వ్యవహారాల్లో భాగస్వాములయ్యారు. ప్రస్తుతం కోరుట్ల, మెట్‌పల్లి ప్రాంతాల్లో ఈడీ విచారణ చేపట్టిందని విషయం గుప్పుమనడంతో కవిత అనుచరుల్లో టెన్షన్ మొదలైంది. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక ఆందోళన చెందుతున్నారు.

## నోట్ల రద్దుతో మొదలై..

నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో కవిత అక్రమ సంపాదన నోట్ల రద్దుతోనే మొదలైందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కవిత తనకు నమ్మిన బంటు వద్ద రూ.2 వేల నోట్లను పెద్ద మొత్తంలో దాచిపెట్టినట్లు తెలిసింది. కేంద్ర ప్రభుత్వం వాటిని రద్దు చేయడానికి ఆదేశాలు జారీచేయడంతో వాటిని మార్పిడి చేసుకోడానికి తన అనుచరుని వద్దకు తన మనసులను పంపినట్లు సమాచారం. రెండు వేల నోట్లు దాచిపెట్టిన వ్యక్తి ఒక్కసారిగా కనిపించకపోవడం.. పెద్ద మొత్తంలో డబ్బు పట్టుబడడంతో అంత డబ్బు ఎక్కడిది అనే చర్చ నియోజకవర్గంలో అప్పట్లో సెన్సేషనల్ అయింది. కోరుట్ల శివారులోని ఓ భూమి విషయంలో జోక్యం చేసుకోవడం సైతం వివాదాస్పదమైంది. తండ్రి ముఖ్యమంత్రి కావడంతోనే ఆ వివాదం కాస్త బయటకు రాకుండా జాగ్రత్త పడ్డారని తెలిసింది. మరోవైపు.. ఢిల్లీ లిక్కర్ సంపాదన కోరుట్ల, మెట్‌పల్లి ప్రాంతాల్లో భూములపై పెట్టుబడులు పెట్టినట్టుగా చెవులు కొరుక్కుంటున్నారు. ఢిల్లీ నుంచి వచ్చిన ఈడీ అధికార యంత్రాంగం కవిత బినామీలు ఎవరు..? గతంలో వారి ఆస్తులు ఎంత..? వారి ఆదాయం ఎంత..? ప్రస్తుతం వారి ఆస్తులు ఏ మేరకు పెరిగాయి..? వారి సంపాదన స్థిరంగా ఉన్నదా.. బలోపేతమైనదా..? అనే కోణంలో విచారణ చేపట్టినట్టుగా తెలిసింది. కవిత అనుచరుల వల్ల నష్టపోయిన ఓ సామాజిక వేత్త ఇటీవల కోరుట్ల తహశీల్దార్ కార్యాలయం ఎదుట మౌన దీక్ష చేపట్టడం విశేషం.

## గుట్టుగా విచారణ

కోరుట్ల, మెట్‌పల్లి ప్రాంతాల్లో గుట్టుగా విచారణ మొదలుకావడంతో కవిత అనుచరుల్లో గుబులు మొదలైనది. ఆమె అండతో అందలం ఎక్కిన వారు కొందరు.. ప్రస్తుతం ఎస్కేప్ అయినట్లుగానూ స్థానికంగా గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏ ముగ్గురు కలిసినా ఇదే అంశంపై చర్చిస్తూ కనిపిస్తున్నారు. విచారణ జరుగుతున్నది నిజమేనా..? నీకేమైనా తెలిసిందా..? నా కోసమైతే ఎవరు రాలేదు కదా..? అంటూ కవిత అనుచరవర్గానికి చెందిన పలువురు ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నట్లు సమాచారం. క్షేత్రస్థాయిలో అధికారులు విచారణ చేపట్టారా..? లేదా..? అనేది పూర్తిస్థాయిలో క్లారిటీ లేకున్నా.. ఈ అంశం మాత్రం కోరుట్ల, మెట్‌పల్లి పరిధిలో మాత్రం హాట్ టాపిక్ అయింది.



### ఉగాది ప్రజల జీవితాల్లో

## కొత్త వెలుగులు నింపాలి

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** ఉగాది ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని.. తెలుగు నూతన సంవత్సరంలో వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. కరీంనగర్ పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో పద్మనాయక వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది వేడుకలకు హాజరయ్యారు. వినోద్ కుమార్‌ను చినజీయర్ స్వామి ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



### వేంకటేశ్వర స్వామి ఆలయంలో

## ఉగాది వేడుకలు

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** కరీంనగర్ పట్టణంలోని మార్కెట్ రోడ్డు శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని బ్రహ్మశ్రీ గోవిందవరం కళ్యాణ శర్మ పంచాంగ శ్రవణం వినిపించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. మాజీ కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి అంజన్ కుమార్, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు చకిలం శ్రీనివాస్, చకిలం గంగాధర్, ఆలయ ఈవో ఉడుతల వెంకన్న, కాంగ్రెస్ నేతలు మల్యాల సుజిత్ కుమార్, సాయిని రవి, పడాల రాహుల్, వంగల విద్యాసాగర్, నాగుల సతీష్, నాగ ప్రసాద్, ఆకారపు భాస్కర్ రెడ్డి, దొంతి గోపి, పోరాండ్ల రమేష్, లింగంపల్లి బాబు, ఎలగందుల మల్లేశం పాల్గొన్నారు. అలాగే హుస్నాబాద్‌లో నిర్వహించిన వేడుకల్లోనూ మంత్రి పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో..

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** శ్రీక్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని నేడు కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో పంచాంగ శ్రవణం ఏర్పాటు చేశారు. మొదట పురోహితులు సాంబశివ శర్మ భగవంతుని పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమక్షంలో పంచాంగం చదివి వినిపించారు. జనులందరూ కష్టాన్ని నమ్ముకుని జీవించడంలో మంచి ఫలితాలను ఆశించవచ్చుని, కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలకు, పార్టీని నమ్ముకుని కష్టపడ్డ కార్యకర్తలకు మంచి రోజులు రానున్నాయని, ఈ ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు రాష్ట్రంలో సంపూర్ణ ఆయురారోగ్యాలతో జీవించనున్నారని తెలిపారు. రాష్ట్రంలో సకాలంలో వర్షాలు పడి రైతన్నలందరూ ఆనందమయమైన జీవితాన్ని గడపాలని భగవంతుని కోరుకుంటున్నట్లుగా పలువురు కాంగ్రెస్ నేతలు తెలిపారు. అనంతరం జిల్లా ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు తెలుగు నూతన సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్, పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, నాయకులు మడుపు మోహన్, మునిగంటి అనిల్, ఆకారపు భాస్కర్ రెడ్డి, మల్లికార్జున రాజేందర్, సిరాజ్ హుస్సేన్, పొన్నం మధు,బాల బద్రి శంకర్, పడిశెట్టి భూమయ్య, రోళ్ళ సతీష్, సిరిపురం నాగప్రసాద్, విక్టర్, కుంభాల రాజ్ కుమార్, కుర్ర పోచయ్య, నూనె గోపాల్ రెడ్డి, పెంచాల లక్ష్మణరావు, వీర దేవేందర్, బొమ్మ ఈశ్వర్ గౌడ్, గాలిపెల్లి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

TELANGANA CAPITAL
తెలంగాణ క్యాపిటల్
నిజం.. నిజాయితీ.. నిబద్ధత
www.telanganacapitalnews.com




## ఎన్ఎస్‌యూఐ వ్యవస్థాపక దినోత్సవం

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ టౌన్:** ఎన్ఎస్‌యూఐ వ్యవస్థాపక దినోత్సవాన్ని మంగళవారం డీసీసీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు మునిగంటి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్, పలువురు నాయకులతో కలిసి కట్ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఈ సమాజంలో ఎంతో ప్రాముఖ్యత ప్రాధాన్యత కలిగిన విద్యార్థి రాజకీయ రంగ ప్రవేశానికి ఎన్ఎస్‌యూఐ వేదిక లాంటిదని, ఈ వేదిక ద్వారా రాజకీయాలలో రాణించిన ఎంతోమంది నేతలు నేడు అత్యున్నతమైన స్థానాల్లో ఉన్నారని అన్నారు. జిల్లాకు చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఎన్ఎస్‌యూఐ ద్వారా రాజకీయ అరంగేట్రం చేసి రాష్ట్ర ఎన్ఎస్‌యూఐ అధ్యక్షునిగా ఎదిగి పార్టీకి అందించిన సేవలను గుర్తించిన అధిష్టానం పార్లమెంట్ సభ్యునిగా ఎంపీల ఫోరం కన్వీనర్ గా నియమించడంతోపాటు నేడు రాష్ట్ర మంత్రిగా అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు పులి ఆంజనేయులు గౌడ్, నాయకులు మడుపు మోహన్, మునిగంటి అనిల్, ఆకారపు భాస్కర్ రెడ్డి, మల్లికార్జున రాజేందర్, బాల బద్రిశంకర్, పడిశెట్టి భూమయ్య, పెంచాల లక్ష్మణరావు, వీర దేవేందర్, బొమ్మ ఈశ్వర్ గౌడ్, గాలిపెల్లి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## 6 గ్యారంటీల్లా మోసం చేయకండి..

**బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ ప్రవీణ్ రావు**

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ టౌన్:** 'నేతన్నకు అండగా భరోసా దీక్ష'కు ప్రభుత్వం దిగివచ్చిందని, ఇది బండి సంజయ్ కుమార్ పోరాటే ఫలితమేనని బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు తెలిపారు. మంగళవారం కరీంనగర్‌లో ఆయన మాట్లాడుతూ నేతన్నల ప్రధాన డిమాండ్లైన బతుకమ్మ చీరెల బకాయిలు చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరించడంతోపాటు సంక్షోభంలో ఉన్న వస్త్ర పరిశ్రమను ఆదుకునేందుకు కొత్త ఆర్డర్లు ఇస్తామని ప్రకటించిన నేపథ్యంలో సంజయ్ దీక్షను వాయిదా వేశారని తెలిపారు. నేతన్నల ఇతర డిమాండ్లను సైతం అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉందన్నారు. నేతన్నలకు, ఆసాములకు మద్దతుగా బండి సంజయ్ వివిధ రూపాల్లో చేసిన పోరాటాలతోపాటు నేతన్నల ఐక్య పోరాటాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం దిగొచ్చిందన్నారు. నేత కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తే ఊరుకునేది లేదని, నేతన్నలకు అండగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ విషయంలో బండి సంజయ్ నేతన్నలకు నిరంతరం వెన్నుదన్నుగా ఉంటారని, అవసరమైతే మరోమారు దీక్ష చేసేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

# నేతన్నల పోరాట ఫలితమే..

**ఎన్నికల కోడ్ ముగిసేలోపు నేతన్నల డిమాండ్లన్నీ పరిష్కరించాల్సిందే..**

**సర్కార్ మెడలు వంచైనా హామీలను అమలు చేయిస్తాం**

**అవసరమైతే దీక్షకు వెనుకాడబోం**

**వర్కర్ టు ఓనర్ పథకాన్ని కొనసాగించాలి**

**నేతన్న బీమా పథకం వయోపరిమితిని పెంచాలి**

**బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్**

(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్)



సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావడం చాలా సంతోషమని, వస్త్ర పరిశ్రమ ఆసాములు, నేతన్నలంతా ఐక్యంగా చేసిన పోరాటాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం దిగొచ్చిందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. నేతన్నలకు అండగా నిలిచిన బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. 4 నెలలుగా వివిధ రూపాల్లో ఆందోళనలు చేస్తూ... భిక్షాటన వంటి కార్యక్రమాల ద్వారా తమ దుస్థితిని రాష్ట్ర ప్రజల దృష్టికి తీసుకురావడంతోపాటు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి డిమాండ్లను నెరవేర్చుకున్న నేత కార్మికులకు, ఆసాములకు భారతీయ జనతా పార్టీ పక్షాన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇచ్చిన మాటకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ప్రభుత్వం బతుకమ్మ చీరెల పాత బకాయిలు రూ.270 కోట్లను చెల్లించాలని కోరారు. అలాగే వస్త్ర పరిశ్రమ యథావిధిగా కార్యకలాపాలు నిర్వహించేందుకు కొత్త ఆర్డర్లు ఇవ్వాలని, వీటితోపాటు విద్యుత్ బిల్లులపై 50 శాతం సబ్సిడీ ఇవ్వాలని, 10 శాతం యార్న్ సబ్సిడీని వెంటనే అందించాలని, నేత కార్మికుడిని ఆసామి చేయాలనే సంకల్పంతో గత ప్రభుత్వం రూ.370 కోట్ల వ్యయంతో ప్రవేశపెట్టిన 'వర్కర్ టు ఓనర్' పథకాన్ని కొనసాగించడంతోపాటు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభ నివారణకు, నేతన్నల అభ్యున్నతికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ ముగిసేలోపే అమలు చేసి తీరాలని, అలాకాకుండా 6 గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన విధంగా ఎన్నికల్లో పబ్బం గడుపుకునేందుకు దొంగ హామీలిచ్చి నేతన్నలను మోసం చేయాలనుకుంటే మాత్రం చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. అదే జరిగితే ఎన్నికల కోడ్ ముగిసిన మరుక్షణమే సిరిసిల్లలో ఎంపీగా ప్రమాణం చేయకముందే దీక్ష చేసేందుకు సిద్ధంగా ఉన్నానని.. నేతన్నలకు అండగా పోరాటాన్ని ఉధృతం చేసి రాష్ట్ర ప్రభుత్వ మెడలు వంచేందుకు వెనుకాడేది లేదని పేర్కొన్నారు. అలాగే చేనేత మిత్ర కింద ప్రతి మగ్గంపై పనిచేసే కార్మికుడికి నెలకు 2 వేల రూపాయల నూలు రాయితీ 2 నెలల మాత్రమే ఇచ్చి నిలిపివేశారని, వెంటనే రాయితీ కొనసాగించడంతోపాటు మొత్తాన్ని పెంచాలని కోరారు. ఈ విషయంలో నేతన్నల పక్షాన ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తానని, దీంతోపాటు నేతన్న బీమా పథకంలో చేరాలంటే గరిష్ట వయో పరిమితి 75 ఏళ్లకు పెంచాలని కోరారు. అట్లాగే పవర్ లూమ్స్ పై నేతన్నలకు ప్రస్తుతం అందుతున్న ఉపాధి ఏమాత్రం సరిపోవడం లేదని, ఏటా కనీసం 500 కోట్ల రూపాయల ఉత్పత్తులకు ఆర్డర్ ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

# దీక్షకు దిగొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం..

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ టౌన్:** బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ సిరిసిల్లలో నిర్వహించతలపెట్టిన 'నేతన్నకు అండగా భరోసా దీక్ష'కు ప్రభుత్వం దిగివచ్చిందని, సంజయ్ పోరాట ఫలితమేనని, నేత కార్మికుల సమస్యలు, డిమాండ్లకు ప్రభుత్వం అంగీకారం తెలిపినందున, దీక్షా కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం కరీంనగర్‌లో ఆయన మాట్లాడుతూ నేతన్నల ప్రధాన డిమాండ్లైన బతుకమ్మ చీరెల బకాయిలు చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరించడంతోపాటు సంక్షోభంలో ఉన్న వస్త్ర పరిశ్రమను ఆదుకునేందుకు కొత్త ఆర్డర్లు ఇస్తామని ప్రకటించిన నేపథ్యంలో ఎంపీ బండి సంజయ్ దీక్షను వాయిదా వేశారని తెలిపారు. నేతన్నల ఇతర డిమాండ్లను సైతం అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. నేతన్నలకు, ఆసాములకు మద్దతుగా బండి సంజయ్ వివిధ రూపాల్లో చేసిన పోరాటాలతోపాటు నేతన్నల ఐక్య పోరాటాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం దిగొచ్చిందన్నారు.ప్రజల సమస్యలను పరిష్కరించకుండా పాలకులు నిర్లక్ష్యం చేస్తే పోరాటాల ద్వారానే వాటికి పరిష్కార మార్గాలు సాధ్యమనే విషయం నేతన్న పోరాటాలతో మరోమారు రుజువైందన్నారు. ఈ విషయంలో వస్త్ర పరిశ్రమ అసాములకు, నేత కార్మికులను భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ పక్షాన ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు. భవిష్యత్తులోనూ నేతన్నలకు బీజేపీ అండగా నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నేత కార్మికుల ప్రధాన డిమాండ్లను సమస్యలను ,హామీలను నెరవేర్చడంతోపాటు విద్యుత్ బిల్లులపై 50 శాతం సబ్సిడీ ఇవ్వాలని, 10 శాతం యార్న్ సబ్సిడీని అందించాలన్నారు. అట్లాగే నేత కార్మికుడిని ఆసామి చేయాలనే సంకల్పంతో గత ప్రభుత్వం రూ.370 కోట్ల వ్యయంతో ప్రవేశపెట్టిన 'వర్కర్ టు ఓనర్' పథకాన్ని కొనసాగించాలని, అట్లాగే వస్త్ర పరిశ్రమ సంక్షోభ నివారణకు, నేతన్నల అభ్యున్నతికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని బీజేపీ పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. నేత కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తే ఊరుకునేది లేదని, నేతన్నలకు అండగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ విషయంలో బండి సంజయ్ నేతన్నలకు నిరంతరం వెన్నుదన్నుగా ఉంటారని, అవసరమైతే మరోమారు దీక్ష చేసేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

POLITICAL NEWS

# కమ్యూనిస్టుల ఉద్యమ రథసారథి రాజేశ్వరరావు



**సీపీఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి**

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ టౌన్:** భారతదేశంలో విప్లవం పరిపూర్ణంగా విరజిల్లాలని.. భూమి కోసం.. భుక్తి కోసం.. పేద ప్రజల విముక్తి కోసం.. ప్రజల హక్కుల సాధనకై అమరుడైన ప్రజల ఆశాజ్యోతి భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకుడు చంద్ర రాజేశ్వరరావు అని సీపీఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి సీపీఐ శ్రేణులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కసిరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ అగ్రనాయకులు, భూ పోరాట యోధులు దేశంలోని బడుగు, బలహీన వర్గాలకు లక్షలాది ఎకరాల భూములు సాధించడానికి అనేక భూ పోరాటాలు చేసి తనకున్న వందలాది ఎకరాల భూమిని పేదలకు పంచిపెట్టిన త్యాగధనుడు చంద్ర రాజేశ్వరరావు అని పేర్కొన్నారు. దేశంలో ప్రజాస్వామ్య రక్షణ కోసం ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొడుతున్నపుడు ప్రజలు శాంతితో జీవించాలని ప్రాణాలు లెక్కచేయకుండా చంద్ర రాజేశ్వరరావు మతోన్మాదులకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను నిర్మించి మతోన్మాదుల ఎదురించి జనసేవ దళ్ ను నిర్మించాడు. బ్రిటిష్ వారి నుండి స్వాతంత్ర్యం రావడానికి తెలంగాణలో భూస్వామ్య వ్యవస్థకు నైజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా అంతరాలు లేని సమాజాన్ని నిర్మించుటకు భూస్వామ్య కుటుంబాలలో జన్మించి విచ్ఛిన్నకర శక్తుల నుండి ప్రజాస్వామ్యం కోసం నిరంతరం పాటుపడే వ్యక్తి రాజేశ్వర రావు అని 25 సంవత్సరాల పాటు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా సేవలు అందించిన కూడా సామాన్య జీవితం గడిపిన మహోన్నత నాయకుడు చంద్ర రాజేశ్వర రావు అని కొనియాడారు. ఆయన ఆశయాలను నేటి యువతరం కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, బోనగిరి మహేందర్, నాయకులు సందీప్ రెడ్డి, మారుతి, గణేష్, అభి,మనీ తదితరులు పాల్గొన్నారు.

# ఫూలే సంస్కృతిని అందరూ ఆచరించాలి..

**సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం**

**మంచిర్యాలలో ఘనంగా ఫూలే ఉగాది వేడుకలు**

**తెలంగాణ క్యాపిటల్, మంచిర్యాల:** మహాత్మా ఫూలే అందించిన బహుజన సంస్కృతిని బీసీ, ఎస్సీ, ఎస్టీ, బహుజన వర్గాల ప్రజలందరూ ఆచరించాలని సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం పిలుపునిచ్చారు. మంగళవారం మంచిర్యాల పట్టణంలోని బీసీ భవన్ లో జరిగిన 'ఫూలే ఉగాది సంబరాల'లో వివిధ సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు. ప్రకృతిలో జరిగే మార్పులకు సూచనగా ఉగాది పండుగను స్వీకరించి బహుజన సంస్కృతిలో పండుగ జరుపుకోవాలని కోరారు. బహుజన వర్గాల శ్రమతోనే ప్రపంచం నడుస్తుందని.. మనువాదులు ప్రవచించే మంత్రాలు, పంచాంగాలతో కాదన్న సత్యాన్ని నేటి ప్రజలు గుర్తించాలని వారు పిలుపునిచ్చారు. ఆధిపత్య వర్గాల సంస్కృతిని కూలదోసి ఫూలే అంబేద్కర్లు చూపిన బాటలో శ్రామిక వర్గ సంస్కృతిని నిలబెట్టాలని వారు కోరారు. భవిష్యత్తులో జరగబోయేది ఎవరు చెప్పలేరని.. పంచాంగం పేరుతో మూఢాచారాలను నమ్మి ప్రజలు మోసపోవద్దని వారు కోరారు. గ్రహాలు, నక్షత్ర ఫలాలు అనే తప్పుడు మాటలని నమ్మకుండా.. కష్టపడి పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయన్న సత్యాన్ని అందరూ గుర్తించాలని వారు తెలిపారు.



బహుజన వర్గాలే సమస్త సంపద సృష్టికర్తలని.. వారు ఆత్మాభిమానాన్ని సంతరించుకుని మనువాదుల ముందు మోకరిల్లడం మానుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం కార్యదర్శి దూర్కె మోహన్, బీసీ ఐక్యవేదిక నాయకులు కనుకుంట్ల మల్లయ్య, గాండ్ల తిలకేశ్వర సంఘం అధ్యక్షులు బుద్ధి చంద్రమౌళి, బహుజన ఐక్యవేదిక నాయకులు పలిగిరి కనక రాజు, బీసీ సబ్ ప్లాన్ సాధన సమితి కన్వీనర్ మోతె రామ దాసు, సింగరేణి ఐక్యవేదిక నాయకులు పెద్దపల్లి కోటిలింగం, సామాజిక ఉద్యమకారులు కామిల్ల జయరావు, శ్రీరామోజు కొండయ్య, కైలాసం, జెట్టి చరణ్ దాస్ పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం పట్టివేత

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ రూరల్:** రేషన్ కార్డు దారులకు చేరాల్సిన పీడీఎస్ బియ్యం ఓ రైస్ మిల్లుకు చేరిన విషయాన్ని తెలుసుకున్న పోలీసులు ఒక్కసారిగా దాడికి దిగారు. భారీగా పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నారు. కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ శ్రీ వెంకటేశ్వర మినీ రైస్ మిల్లులో స్పెషల్ బ్రాంచ్, టాస్క్ ఫోర్స్ పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. సోమవారం అర్ధరాత్రి చేపట్టిన ఈ తనిఖీల్లో సుమారు 200 బ్యాగుల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. మిల్లు ఆవరణలోనే ఓ వాహనంలో ఉన్న పీడీఎస్ రైస్ బియ్యం సంచులను స్వాధీనం చేసుకున్నారు. అయితే.. పీడీఎస్ బియ్యం పౌరసరఫరాల గోదాం నుండి నేరుగా రైస్ మిల్లుకే చేరినట్టుగా అనుమానిస్తున్నారు.



# మహాశక్తి ఆలయంలో కన్నుల పండుగగా ఉగాది

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ టౌన్:** మహాశక్తి దేవాలయంలో మంగళవారం శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు విద్యారణ్య భారతి స్వామి దివ్య ఆశీస్సులతో, వేద పండితుల మంగళ శాసనాలతో దేవాలయంలో ప్రత్యేక పూజ, అభిషేక కార్యక్రమాలను చేపట్టారు. ఉదయం ఐదు గంటలకు అమ్మవార్లకు ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు జరిపిన అనంతరం భక్తులకు ఉగాది పచ్చడి ప్రసాద వితరణ చేశారు. బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..

**తెలంగాణ క్యాపిటల్, బెజ్జంకి:** తిమ్మాపూర్ మండలం ఎల్ ఎండీ కాలనీలోని ప్రజా భవన్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకల సందర్భంగా తిరునగిరి వెంకటాద్రి శర్మతో పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గంలోని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. బెజ్జంకిలో హైస్కూల్ గ్రౌండ్ లో శ్రీ లక్ష్మీనృసింహా స్వామి ఆలయ ప్రధాన అర్చకులు శేషం మధుసూదనాచార్యుల ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం జరిగింది. మాజీ సర్పంచ్ దేవనపల్లి శ్రీనివాస్, లింగాల లక్ష్మణ్, ఐలేని నరసింహారెడ్డి, రొడ్డ మల్లేశం, కత్తి చంద్రయ్య, నిమ్మ లింగారెడ్డితోపాటుగా పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇరువురి ఉద్యోగుల సస్పెన్షన్

**తెలంగాణ క్యాపిటల్, బెజ్జంకి:** సిద్దిపేట పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్లో బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో పాల్గొన్నందుకు బెజ్జంకి మండలంలోని ఇరువురి ఉద్యోగులపై వేటు పడింది. మండల కేంద్రం బెజ్జంకిలో ఇద్దరు ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీనివాస్ జకీర్‌ను కలెక్టర్ మను చౌదరి సస్పెండ్ చేశారు. ఈనెల ఏడో తేదీ ఆదివారం రాత్రి సిద్దిపేటలో సర్ఫ్, ఈజీఎస్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసుకోగా, ఆ సమావేశానికి మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. వీరి ద్వారా మహిళా సంఘాలను, ఉపాధి హామీ కూలీలను రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా ఓట్లను వేయించుకోవాలని ప్రయత్నించారని, ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి, రాజకీయ పార్టీ కార్యక్రమాలలో పాల్గొన్న దృష్ట్యా ఇరువురిని కలెక్టర్ సస్పెండ్ చేశారు. వీరిలో జకీర్ జిల్లా ఈజీఎస్ సంఘం ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తుండడం గమనార్హం. చిన్న కోడూరు మండలంలో పనిచేసి ఇటీవలే బెజ్జంకికి వచ్చారు.